క్లుప్తంగా

దళితబంధుతో బలోపేతం



ట్రాక్టర్‌ను ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్

చింతకాని: దళితబంధు పథకం యూనిట్లను సక్రమంగా వినియోగించుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ సూచించారు. మండలంలోని నర్సింహాపురానికి చెందిన పట్టేటి వెంకమ్మకు మంజూరైన ట్రాక్టర్‌ను గురువారం ఆయన అందజేసి మాట్లాడారు. స్వాతంత్య్రం వచ్చాక ఎవరూ అమలుచేయని విధంగా సీఎం కేసీఆర్ దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పట్టేటి గోపయ్య, దొడ్డా ఉపేందర్, పట్టేటి శ్రీకాంత్, లంజపల్లి శ్రీను, తిరుమల్, వంగూరి ఉపేందర్, పెద్దిరాజు పాల్గొన్నారు.

గ్రామాల్లో తహసీల్దార్ల పర్యటన

ముదిగొండ/బోనకల్: ముదిగొండ మండలంలోని పండ్రేగుపల్లితండా, మేడేపల్లి, గోకినేపల్లి గ్రామాల్లో తహసీల్దార్ శిరీష గురువారం పర్యటించారు. ముదిగొండలోని మేడేపల్లి వాగు ఉధృతంగా ప్రవహిస్తూ రహదారులపైకి రావడంతో రాకపోకలు నిలిపివేయాలని సూచించారు. అదే విధంగా బోనకల్‌లోని చిన్నబీరవల్లి గ్రామంలోని వాగు ఉధృతిని తహసీల్దార్ రమణి పరిశీలించారు. ఈ సందర్భంగా రాకపోకలు నిలిపివేయాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమాలల్లో ఎంపీఓ సూర్యనారాయణ, వహిదా, మేడేపల్లి సర్పంచ్ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

పదోన్నతి



కె.సుజాత

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి గ్రేడ్–3 మున్సిపల్ కమిషనర్‌గా పని చేస్తున్న కె.సుజాతకు గ్రేడ్–2 మున్సిపల్ కమిషనర్‌గా పదోన్నతి లభించింది. ఈ మేరకు ప్రభుత్వ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. 2020 ఫిబ్రవరి 20న సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్‌గా సుజాత తొలిపోస్టింగ్‌తో బాధ్యతలు చేపట్టారు. ఈమెకు పదోన్నతి లభించటంపై మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, టీఎంసీ గుడిపూడి సుజాత, మేనేజర్ శ్రీనివాసరావు, ఉద్యోగులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

తుంబూరు మసీద్ కమిటీ అధ్యక్షుడిగా ఫయాజ్



ఫయాజ్

సత్తుపల్లిరూరల్: మండలంలోని తుంబూరు మసీద్ నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎండీ ఫయాజ్, సెక్రటరీగా ఎండీ మజీద్, సభ్యులుగా ఎస్‌కే జహీర్, ఎస్‌కే పాషా, ఎస్.బాజీ, కోఆప్షన్ సభ్యుడిగా ఎస్‌కే ఖైరు లను ఎన్నుకున్నారు.

మణిపూర్ ఘటన అమానుషం

కారేపల్లి: మణిపూర్ ఘటన అమానుషమని పాస్టర్ల ఫెలోషిప్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు తన్నీరు మధుసూదన్‌రావు అన్నారు. గురువారం కారేపల్లి బెరాకా అపోస్టలిక్ చర్చిలో పాస్టర్ బాలరాజు ఆధ్వర్యంలో మండల పాస్టర్లు, క్రైస్తవ సోదరులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సైమన్ పీటర్, కార్యదర్శి సోలంరాజ్, గౌరవ సలహాదారులు ప్రేమ్‌సాగర్, జాన్, ప్రకాశ్, స్టీపెన్‌పాల్, విలియం కేరి, జయరాజు, లాజరస్, ఉపేందర్, అఖిల్, మాత ఎస్తేరు జాయిల్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌ఏల సంబురాలు

తల్లాడ: వీఆర్‌ఎలు ఫుల్‌టైమ్ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంతో గురువారం తల్లాడలో వీఆర్‌ఎలు సంబరాలు జరుపుకున్నారు. ముందుగా వీఆర్‌ఎలు తహసీల్దార్ గంటా శ్రీలత, డీటీ వనజను శాలువాలతో సన్మానించి, స్వీట్లు ఇచ్చారు. కార్యక్రమంలో వీఆర్‌ఎల సంఘం సత్తుపల్లి డివిజన్ అధ్యక్షుడు జానీ షరీఫ్, మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసరావు, అంజాద్, శ్రీను, చంద్రకళ, రాంబాయి, మొయినుద్దీన్, నరసింహారావు పాల్గొన్నారు.

మొక్కలు నాటాలి

చింతకాని: పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని గ్రామ సర్పంచ్ కాంద్ర పిచ్చయ్య తెలిపారు. మండలంలోని పాతర్లపాడు గ్రామంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా గురువారం ఇంటింటికి మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శ్రీనివాసరావు, గ్రామ పంచాయతీ ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి

ఎర్రుపాలెం: మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి నిర్వహించారు. కలాం చిత్రపటానికి పార్టీ మండలాధ్యక్షుడు సాంబశివరావు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సర్పంచ్ మొగిలి అప్పారావు, ఎంపీటీసీలు కృష్ణారావు, కిశోర్ పాల్గొన్నారు.

ముంచెత్తిన.. వరద

గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లగా.. చెరువులు నిండు కుండలను తలపిస్తున్నాయి. బ్రిడ్జీలపై నుంచి వరద పారుతుండటంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచి.. బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. పలుగ్రామాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. కాలనీల్లో వరద ఇళ్లలోకి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పొంగిన వాగులు, నీట మునిగిన పొలాలను పరిశీలించి ముందస్తు చర్యలు చేపట్టారు. - సాక్షి నెట్‌వర్క్



వైరా : వరద నీటిలో వైరా ఇందిరమ్మ కాలనీ



ఏన్కూరు: ఉధృతంగా ప్రవహిస్తున్న జన్నారం - అంజనపురం మధ్య వాగు



తల్లాడ: బిల్లుపాడు-రామచంద్రాపురం మధ్య..



ముదిగొండ: నీట మునిగిన కోటనారాణపురం



వైరారూరల్: ముసలిమడుగులో నీట మునిగిన దాసాంజనేయ స్వామి ఆలయం



కల్లూరురూరల్ : అలుగు పారుతున్న పోచవరం పెద్దచెరువు



ముదిగొండ: వనంవారికిష్టాపురం లోలెవల్ చప్టా వద్ద ప్రజలు రాకపోకల దృశ్యం



వైరా : స్టేజీ పినపాకలో వైరా నది ఉధృతికి నీట మునిగిన వైకుంఠ దామం



ముదిగొండ: మున్నేరు బ్రిడ్జీ సమీపంలో ఇంటి నుంచి తరలిస్తున్న పోలీసులు



చింతకాని: మత్కేపల్లి వద్ద.. మున్నేరు



కొణిజర్ల: మత్తడి పోస్తున్న ఊర చెరువు



సత్తుపల్లి: కిష్టారం-చెరుకుపల్లి రహదారి చప్టా వద్ద.. బారికేడ్లతో పోలీసులు



కారేపల్లి : గేటుకారేపల్లి వద్ద కారేపల్లి-దోర్నకల్ మార్గంలో కోతకు గురైన రోడ్డు



వైరారూరల్: గన్నవరం-దాచాపురం మధ్యలో..



ముదిగొండ: పెద్దమండవ వద్ద.. కరకట్ట



కొణిజర్ల: తీగలబంజర వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న పగిడేరు



తల్లాడ: నీట మునిగిన వరి పొలాలు

వరద ఉధృతిని, పంట పొలాలను పరిశీలించిన అధికారులు



వైరా : సూచనలు చేస్తున్న ఏసీపీ రెహమాన్, సీఐ సాగర్



చింతకాని: రామకృష్ణాపురం వద్ద.. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కోటేశ్వరరావు



ఏన్కూరు: భారీవర్షాలకు దెబ్బతిన్న పత్తి చేనుని పరిశీలిస్తున్న ఏడీఏ బాబురావు



చింతకాని: సిబ్బందికి సూచనలు చేస్తున్న మండల అధికారులు, పోలీసులు



ఏన్కూరు: వరద ఉధృతికి కొట్టుకుపోయిన రోడ్డును పరిశీలిస్తున్న తహసీల్దార్ ముజాహిద్, ఎంపీడీఓ అశోక్

అవగాహన లేకుండా వస్తే ఎలా?!

- మున్సిపల్ సమావేశంలో ఎమ్మెల్యే రాములునాయక్, ఎమ్మెల్సీ మధు
- అజెండాలోని 23 అంశాలకు ఆమోదం



ఎమ్మెల్యే, ఎమ్మెల్సీని సత్కరించిన చైర్మన్ జైపాల్, కౌన్సిలర్లు

వైరా: మున్సిపల్ కౌన్సిలర్లు కనీస అవగాహన లేకుండా సమావేశానికి వస్తుండగా.. అధికారుల తీరు కూడా అలాగే ఉందని వైరా ఎమ్మెల్యే రాములునాయక్, ఎమ్మెల్సీ తాతా మధు తెలిపారు. వైరా మున్సిపాలిటీ సాధారణ సమావేశం గురువారం చైర్మన్ సూతకాని జైపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ సమావేశం నిర్వహించేటప్పుడు అజెండా ఉండాలని, లేకపోతే ఫలితం ఉండదన్నారు. అలాగే, సమావేశంలో చర్చించిన అంశాలు పరిష్కారమయ్యాయా, లేదా అని కౌన్సిలర్లు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కాగా, విలీన గ్రామాల్లో వైకుంఠ ధామాల నిర్మాణ విషయమై కలెక్టర్‌తో చర్చిస్తామని తెలిపారు. ఇక మున్సిపల్ సిబ్బంది కూడా కౌన్సిలర్లతో బాధ్యతతో మెలగాలని, కౌన్సిలర్లు అధికారులపై నోరు పారేసుకుంటే ఫలితం ఉండదన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన రూ.30 కోట్ల నిధులతో మున్సిపాలిటీ రూపు రేఖలు మార్చేలా పనులు చేపట్టాలని సూచించారు. ఈమేరకు సమావేశంలో 43 అంశాలు చర్చకు రాగా 23 అంశాలకు ఆమోదం తెలిపారు. ప్రధానంగా రూ.30 కోట్లతో నిధులతో చేపట్టే పనులతో పాటు హరితహారం నిర్మాణం తదితర పనులకు ఆమోదం లభించింది. అనంతరం ఎమ్మెల్సీ మధు, ఎమ్మెల్యే రాములు నాయక్‌లను చైర్మన్ జైపాల్ సత్కరించారు. ఈ సమావేశంలో కమిషనర్ పఠాని వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయ లోపం.. చక్కదిద్దుకొనేదెప్పుడు !



సమావేశానికి హాజరైన అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు

వేంసూరు: మండలంలోని వేంసూరు రైతు వేదికలో గురువారం కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధికారుల సమన్వయ లోపంతో పలువురు ప్రజాప్రతినిధులు సమావేశానికి హాజరుకాలేకపోయారు. వేంసూరు మండలంలో 26 గ్రామపంచాయతీ సర్పంచ్‌లకు గాను 4గురు సర్పంచ్‌లు, 13 మంది ఎంపీటీసీలకు గాను 4 ఎంపీటీసీలు మాత్రమే సమావేశంలో పాల్గొన్నారు. 11 గంటలకు నిర్వహించాల్సిన సమావేశం ఆలస్యంగా నిర్వహించడంతో పలువురు ప్రజాప్రతినిధులు వెనుదిరిగి వెళ్లారు. గతంలో సైతం అధికారుల సమన్వయ లోపంతో పలు సమావేశాలు మొక్కుబడిగా సాగాయి. అయిన అధికారుల తీరు మాత్రం మారడంలేదు. ప్రస్తుతం సీజన్ వ్యాధుల కాలంలో అధికారులు ప్రజాప్రతినిధులను సమన్వయ లోపం పట్ల పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైన అధికారులు తమ తీరు మార్చుకొని ప్రజాప్రతినిధులతో సమన్వయంతో పని చేయాలని పలువురు కోరుతున్నారు.

పునరావాసం కల్పించాలి

సత్తుపల్లిరూరల్: మండలంలోని గంగారం గట్టు బజార్ యానాదు కాలనీలో నివాసం ఉంటున్న ప్రజలకు పునరావాసం కల్పించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆదినారాయణ అన్నారు. గురువారం ఆయన యానాదుల కాలనీని పరిశీలించి మాట్లాడారు. ఈ కాలనీలో గత 25 ఏళ్ల క్రితం ఇళ్లు నిర్మించడంతో అవి శిథిలావస్థలు చేరాయన్నారు. ఈ వర్షాలకు అవి ఎప్పుడు కూలుతాయోనని అక్కడి ప్రజలు బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారని, అయినా అధికారులు అటు వైపు కన్నెత్తికూడా చూడటం లేదన్నారు. ఈ విషయాన్ని సత్తుపల్లి తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లటం జరిగిందని..



శిథిలమైన ఇంటిని పరిశీలిస్తున్న ఆదినారాయణ

అక్కడున్న పరిస్థితిపై ఫొటోలు, వీడియోలు తీసి పంపించినట్లు తెలిపారు. ఆయన వెంట కొమరవెల్లి సైదులు, లక్ష్మి, నాగేశ్వరరావు, కృష్ణ, వెంకమ్మ, సత్యమ్మ, సతీష్, వాణి ఉన్నారు.

బాబా ఆలయాల్లో పూజలు

ఎర్రుపాలెం: మండలంలోని పలు గ్రామాల్లో సాయిబాబా ఆలయాల్లో గురువారం బాబా విగ్రహాలకు శాస్త్రోక్తంగా, సాంప్రదాయబద్ధంగా ఆలయ అర్చకులు పూజలు నిర్వహించారు. మండలకేంద్రంలోని సాయిబాబా ఆలయంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కంచర్ల వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

ఘనంగా పీరీల ఊరేగింపు

తల్లాడ: తల్లాడ మండలంలో గురువారం పీరీల ఊరేగింపును ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఏడో రోజు సందర్భంగా భక్తి శ్రద్ధలతో ముస్లింలు పీరీలను అలంకరించి తల్లాడ, నారాయణపురం గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించారు. త్యాగానికి ప్రతీక మొహర్రం పండుగ అని వారు కొనియాడారు.

ఆర్థిక సాయం

సత్తుపల్లిరూరల్: మండలంలో కురుస్తున్న వర్షాలకు రామగోవిందాపురం పంచాయతీలో తాటిపర్తి అచ్చమ్మకు చెందిన పూరిగుడిసె కూలిపోయింది. ఈ ఇంట్లో ముగ్గురు మహిళలు, చిన్న పిల్లవాడు ఉంటున్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకుడు కొండూరు సుధాకర్ ఆదేశాల మేరకు మాజీ సర్పంచ్ రమేష్, రాజేంద్రప్రసాద్‌లు గురువారం సంఘటనా స్థలాన్ని పరిశీలించి బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందించి పునరావాసం కల్పించారు. అదే విధంగా కిష్టారం గ్రామంలోని హరిజనవాడలో తాళ్ల రాములు, జానకమ్మ వృద్ధ దంపతుల రేకులషెడ్డు కూలిపోవడంతో కాంగ్రెస్ నాయకులు ఉడతనేని అప్పారావు, రావి నాగేశ్వరరావు, పాసెం ఈశ్వర్‌లు బాధిత కుటుంబాన్ని పరామర్శించి నిత్యావసర సరుకులు, ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో జవహర్‌లాల్, రాంబాబు, లక్ష్మణ్‌రావు, వసంతరావు, శ్రీను, సూర్యచంద్రరావు పాల్గొన్నారు.

యూనిఫాం అందజేత



శిక్షణ పొందుతున్న మహిళలకు యూనిఫాం అందజేస్తున్న ఎంపీపీ లలిత

మధిర: మండలంలోని మహాదేవరపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర భవన, కార్మిక సంక్షేమ మండలి సంయుక్త ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ పొందుతున్న మహిళలకు గురువారం ఎంపీపీ లలిత యూనిఫాం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిరుద్యోగ మహిళలు కుట్టు మిషన్లతో ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ షేక్ షిలార్ సాహెబ్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు మొండెం వెంకన్న తదతరులు పాల్గొన్నారు.

గొడుగుల పంపిణీ

సత్తుపల్లిటౌన్: వర్షాలతో ఇబ్బంది పడుతున్న సత్తుపల్లి పట్టణంలోని నిరుపేదలు, యాచకులకు వాసవీక్లబ్ ఆధ్వర్యంలో గురువారం గొడుగులు, డ్రైఫ్రూట్స్, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేషన్ వైస్ ప్రెసిడెంట్ గంగిశెట్టి గంగాధర్ జగదీష్‌కుమార్, గుండు శ్రీనివాసరావు, వాసవీక్లబ్ అధ్యక్షులు పోకూరి కృష్ణప్రసాద్, గుండు శ్రీనివాసరావు, వనమా నరేష్, దోసపాటి రాజా, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి మంచం, పరుపు వితరణ

వైరారూరల్: మండలంలోని గొల్లపూడి వృద్ధాశ్రమానికి వైరా గ్రేట్ విజన్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉండ్రూ వరలక్ష్మి సాయంతో.. జీఎంటీ కోఆర్డినేటర్ ఉండ్రూ శ్యాంబాబు తల్లి అమ్మాజి జ్ఞాపకార్థం వృద్ధులకు రూ.10 వేలు విలువ చేసే మంచం, పరుపులను వితరణగా అందించారు. అనంతరం వృద్ధులకు అన్నదానం నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు. పీడీజీ డాక్టర్ కాపా మురళీకృష్ణ, ప్రభాకర్‌రావు, శ్రీకాంత్, కిషన్, రామకృష్ణ, మహాలక్ష్మి పాల్గొన్నారు.

రైతులకు వరంగా కిసాన్ సమృద్ధి కేంద్రాలు

మధిర/తల్లాడ/కొణిజర్ల: రైతులకు వరంగా కిసాన్ సమృద్ధి కేంద్రాలు ఉపయోగపడుతున్నాయని బీజేపీ మధిర నియోజకవర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు అన్నారు. గురువారం ప్రధాని మోదీ ప్రారంభించిన కిసాన్ సమృద్ధి కేంద్రాలను మధిరలోని ధరణి మెన్యూర్, జనరల్ మర్చంట్స్, రాంబాబు ఎరువుల దుకాణంలో ఏర్పాటు చేసిన టీవీ స్క్రీన్ల ద్వారా వీక్షించారు. అదే విధంగా తల్లాడలో గురువారం మన గ్రోమోర్ కేంద్రంలో, బాలపేటలో బీజేపీ ఆధ్వర్యంలో బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు అవగాహన కల్పించారు. అదే విధంగా కొణిజర్లలోని మన గ్రోమోర్ సెంటర్‌లో పీఎం కిసాన్ సేవా సెంటర్‌ను ఏఓ బాలాజీ, ఏరియా మేనేజర్ డి.సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సేంద్రీయ ఎరువులు వాడటం, ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు విక్రయించటం, మట్టి పరీక్షలు, రైతు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. కేంద్రం రైతులకు ఒక్కో ఎకరానికి రూ.18,632 లను ఏడాదికి మూడు విడతలుగా అందిస్తుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెరుమాళ్లపలి



తల్లాడ: అవగాహన కల్పిస్తున్న నంబూరి రామలింగేశ్వరరావు, నాయకులు

విజయరాజు, బీజేపీ జిల్లా కార్యదర్శి సాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి నాగేశ్వరరావు, పట్టణ, మండల అధ్యక్షులు రమేష్, చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు కృష్ణారావు, నర్సింహారావు, నాయకులు సోమేశ్వరరావు, రామయోగేశ్వరరావు, స్వర్ణకర్, యువమోర్చా జిల్లా కార్యదర్శి నాగభూషణం, మండల ఉపాధ్యక్షుడు మోహన్‌రావు, బీజేపీ మండల అధ్యక్షుడు వెంకటరామారావు, కార్యదర్శి కృష్ణారావు, నాగార్జున, నరసింహారావు, రాంబాబు, ఆదినారాయణ, కృష్ణయ్య, పుల్లయ్య, వెంకటనరసింహారావు, బీజేపీ మండలాధ్యక్షుడు మల్లిఖార్జున్, మన గ్రోమోర్ మేనేజర్ చంద్రశేఖర్, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి బాధితులను ఆదుకోవాలి



బాధితులకు నిత్యావసరాలు అందిస్తున్న మట్టా దయానంద్

సత్తుపల్లి: సింగరేణి బాధితులను ఆదుకోవాలని జిల్లా కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ అన్నారు. మండలంలోని ఎస్సీ కాలనీలో సింగరేణి ప్రభావంతో దెబ్బతిన్న ఇళ్లను గురువారం ఆయన పరిశీలించి మాట్లాడారు. సింగరేణి బాంబ్ బ్లాస్టింగ్‌ల వల్ల ఇల్లు దెబ్బతిని కూలిపోతున్నా.. సింగరేణి యాజమాన్యం ఎందుకు పట్టించుకోవటం లేదన్నారు. ఈ సందర్భంగా కాలనీకి చెందిన రాములు, జానకమ్మల ఇల్లు కుప్పకూలిపోవటంతో బాధితులకు నిత్యావసర సరుకులు అందించారు. సింగరేణి పీఓ ఎస్.వెంకటాచారికి ఫోన్ చేసి కిష్టారం ఇళ్లకు న్యాయం చేయాలని కోరారు. జీఎం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఉపసర్పంచ్ ధనుంజయ్, ఐఎన్‌టీయూసీ కొత్తగూడెం ఏరియా కార్యదర్శి నరుకుళ్ల అప్పారావు, ఇమ్మినేని ప్రసాదరావు, మేకా శ్రీను, పత్తిపాటి అశోక్, తడికమళ్ల రామకృష్ణ, మణి, మరియమ్మ, సంతోష్ ఉన్నారు.

రోడ్లపై గుంతలు పూడ్చాలని నిరసన



ముదిగొండ: రోడ్డుపై నిరసన తెలియజేస్తున్న న్యూలక్ష్మీపురం గ్రామస్తులు

ముదిగొండ: మండలంలోని న్యూలక్ష్మీపురం, సువర్ణాపురం, ముదిగొండ ప్రధాన ఆర్‌అండ్‌బీ రోడ్లు నేషనల్ హైవే భారీ టిప్పర్లు వల్ల పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో గత కొద్ది రోజులనుంచి కురుస్తున్న వర్షాలకు పలు వాహనాలు రాకపోకలకు ఇబ్బందికరంగా మారాయి. దీంతో న్యూలక్ష్మీపురం సర్పంచ్ కన్నయ్య, గ్రామస్తులు కలిసి గురువారం రోడ్డుపై ఉన్న వర్షపు గుంతలలోనే మంచం వేసుకుని కుర్చొని నిరసన తెలిపారు. గుంతలను పూడ్చాలని, అధికారులు వచ్చేవరకు కదిలేది లేదన్నారు. అనంతరం అక్కడక్కడ పడ్డ గుంతలను కంకర వేసి తాత్కాలిక మర్మతులు చేపట్టారు.

గుంతను పూడ్చాలి..

మధిర: మధిర ట్యాంక్‌బండ్‌పై మరమ్మతు పనుల నిమిత్తం తీసిన గుంత ప్రమాదకరంగా ఉంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు గుంతలో నీరుచేరటంతో ట్యాంక్‌బండ్‌పై ప్రయాణించే పలు వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. గుంత వద్ద ఎటువంటి ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయక అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించటం వలన ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. తక్షణమే అధికారులు గుంతను పూడ్చాలని కోరుతున్నారు.



మధిర ట్యాంక్‌బండ్‌పై ప్రమాదకరంగా మారిన గుంత